**7002**

Register Number | | | | | | |

# Language — Part I — TELUGU — Paper I

## ( Old Poetry, Modern Poetry, Grammar, Prosody and Poetics )

Time Allowed : 3 Hours ] [ Maximum Marks : 100

గమనిక : i) జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

ii) ప్రశ్నలలో VI వ ప్రశ్నకు (6) నిబంధనల ననుసరించి జవాబును వ్రాయుము.

I. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని *నాల్గింటికి* ఐదు పంక్తులలో జవాబులు వ్రాయుము : $4 \times 2 = 8$

1) పాలసముద్రము ఎవరెవరికి ఎట్లు స్థానమైనది ?

2) భాషా భేదాలను గురించి కవి దాశరథిగారి మనోవేదనను వ్రాయుము.

3) ద్రవ్యాశతో నున్నవారికి ఉద్యోగము ఏల యివ్వరాదు ?

4) కోకిలమ్మ పట్ల తండ్రి ఎట్లు వ్యవహరించెను ?

5) హంసునితో కృష్ణుడేమని పలికెను ?

6) ఇంద్రుని గూఢచారులేమి చేసిరి ?

II. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని *మూడింటికి* పది పంక్తులలో జవాబులు వ్రాయుము : $3 \times 4 = 12$

7) పాల సముద్రమును కవి ఎట్లు వర్ణించెను ?

8) రాజు ఎటువంటి నీతి సూత్రములను పాటించవలయును ?

9) కృష్ణుడు హంసుని యమునలో అణగద్రొక్కిన విధమెట్టిది ?

10) శిశుపాలుడు చేసిన అపరాధము లేవి ?

11) పార్వతి పాశుపతదీక్ష చేపట్టిన విధమును వివరింపుము.

[ Turn over

III. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని మూడింటికి పది పంక్తులలో జవాబులు వ్రాయుము : $3 \times 4 =$

12) 'తోటవంటి లోకాన్ని ఎడారిలా చేయకండి'. ఎట్లు ?

13) మైత్రీబలుడెట్లు దేహ త్యాగము గావించెను ?

14) కోకిలమ్మ ఎట్లు కాలము గడిపెను ?

15) హంపీ క్షేత్ర వైభవమెట్టిది ?

16) మాయామునులు - మైత్రీబలుల సంభాషణలను వివరింపుము.

IV. ఈ క్రింది ప్రశ్నలలో ఏదేని ఒకదానికి ఇరువది పంక్తులలో జవాబును వ్రాయుము : $1 \times 8 =$

17) పార్వతీదేవి తపస్సు పద్యభాగ సారాంశమును వ్రాయుము.

18) కోకిలమ్మ పెళ్ళి జరిగిన విధమును వివరింపుము.

19) యమునాచార్య ప్రభు రాజనీతిని వివరింపుము.

V. ఈ క్రింది పద్యపాదమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులను వ్రాయుము : $4 \times 1 =$

20) తల్లులు లేనివారలకుఁ దల్లియుఁ దానయి ప్రోపుసేయుచుం,
బిల్లలు లేని వారలకుఁ బిల్లఁడు దానయి ముద్దుఁ గూర్చుచుం.
గాళ్ళయి కుంటివారలకుఁ, గళ్ళయి గ్రుడ్డులకున్ సతంబు వ
ర్తిల్లెను రాజచంద్రుడు మదేయుఁ దటంచుఁ దలంపు నెల్లరున్.

అ) రాజు ఎట్టివారికి తల్లియని కవి పై పద్యమున చెప్పినాడు ?

ఆ) పిల్లలు లేనివారలకు రాజు ఎట్టివాడని కవి చెప్పెను ?

ఇ) కుంటి, గ్రుడ్డివాళ్ళకు రాజెట్టివాడని కవి చెప్పెను ?

ఈ) ప్రోపు = .................. అర్థమును వ్రాయుము.

లేదా

21) వీని నోరులు చంప(గా నోప రెవ్వరు,
నెవ్వరేని వీని నెత్తికొనుడు
మిగిలియున్న బాహుయుగళంబు( గన్నను,
నడ(గు వీనికత( దయంతకుండు.

అ) పై పద్యమును ఎవరు ఎవరితో చెప్పిరి ?

ఆ) పై పద్యమును రచించిన కవి ఎవరు ?

ఇ) పై పద్యమును రచించిన కవి కాలమేది ?

ఈ) పై పద్యమును రచించిన కవి బిరుదము లేవి ?

VI. ఈ క్రింది పద్యమును పాదభంగము లేని విధముగా వ్రాసి, ఆ పద్యమునకు భావమును వ్రాయుము : 1 × 6 = 6

22) ఏనును బ్రహ్మచారి( ...................... తపోభిమానమున్.

23) ఈ క్రింది పద్యభాగములందలి ఖాళీలను పూరింపుము : 1 × 4 = 4

వరములు ........................................ హరుచే

........................................ హంసుండు వడయుదినమున( గాదీ

ధర ........................................ లక్ష్మి

........................................ డపుడు వార్జేయుండై.

VII. 24) ఈ క్రింది వానిలో ఏ *రెండింటికైన* విగ్రహవాక్యములు వ్రాసి, సమాసము పేరును తెలుపుము : 2 × 2 = 4

అ) సిరిసంపదలు ఆ) కైలాసాచలము

ఇ) శతవృద్ధులు ఈ) మహేంద్రులు

ఉ) సంగ్రామ రంగము. ఊ) పుణ్యచరిత్రులు

25) ఈ క్రింది వానిలో ఏవేని *మూడింటికి* వ్యాకరణాంశములు గుర్తించి వ్రాయుము : 3 × 2 = 6

అ) సాత్వతి <u>యద్భుత చిత్త</u>మైనది.
( భాషాభాగము వ్రాయుము )

ఆ) <u>ఆయన</u> చాలా వృద్ధుడు.
(పురుషమును వ్రాయుము)

ఇ) పెద్దపెద్ద <u>నగరాలు</u> ఉష్ణద్వీపాలవలె పనిచేస్తాయి.
(వచనము వ్రాయుము)

ఈ) ఒక మునికుమారుడు పంపా సరోవరంలో స్నానార్థం ఆశ్రోవన <u>వస్తున్నాడు.</u>
(కాలమును తెలుపుము)

ఉ) దండకారణ్యంలో <u>అగస్త్యమహర్షి</u> ఆశ్రమం వున్నది.
(వాచకము వ్రాయుము)

ఊ) బ్రాహ్మణ యువకుడు వారి గృహమునకు <u>వచ్చెను.</u>
(వాక్యాంగమును వ్రాయుము)

26) ఈ క్రింది వానిలో ఏవేని *రెండింటికి* వ్యాకరణ కార్యములను వ్రాయుము : 2 × 2

అ) లవణాబ్ధి — ఆ) ఎవ్వాడు

ఇ) ఏడుస్నాడు — ఈ) అత్యంత

ఉ) దేవేంద్రుడు — ఊ) తపోభిమానము

27) ఉదాహరణతో వివరింపుము : 1 × 4

ఉత్ప్రేక్షాలంకారము

లేదా

సందేహాలంకారము

28) క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి ఏ పద్యపాదమో వివరింపుము.

"సాక్షాత్కారము నొంది నవ్వుచు మహేశానుండు ధాత్రీధరా" 1 × 4

లేదా

చంపకమాల లేదా కందపద్య లక్షణములను వివరింపుము.

VIII. జతపరచుము : 4 × 1 = 4

| గ్రంథము | | కవి |
|---|---|---|
| 29) నృసింహ పురాణము | — | విశ్వనాథ సత్యనారాయణ |
| 30) రుద్రవీణ | — | నాచన సోమనాథుడు |
| 31) వేయి పడగలు | — | శ్రీనాథుడు |
| 32) ఉత్తర హరివంశము | — | దాశరథి |
| | — | ఎఱ్ఱాప్రగ్గడ |

IX. సరియైన జవాబును గుర్తించి వ్రాయుము : 16 × 1 = 16

33) శ్రీకృష్ణదేవరాయలు వ్రాసిన గ్రంథము

అ) మనుచరిత్ర

ఆ) ఆముక్తమాల్యద

ఇ) వసుచరిత్ర

34) పర్వతముల ఱెక్కల ఖండించి, గర్వమణిచినవాడు

అ) వరుణుడు ఆ) ఇంద్రుడు ఇ) భీముడు

35) ''అగ్నిధార'' రచయిత

అ) దాశరథి ఆ) సినారె ఇ) ఆత్రేయ

36) ఘోటకమనగా

అ) ఏనుగు ఆ) గుఱ్ఱము ఇ) జింక.

37) హంసుని తండ్రి తలపెట్టిన యజ్ఞము పేరు

అ) వైష్ణవ యాగము ఆ) చండీ యాగము ఇ) రాజసూయ యాగము

38) వాయుదేవుని కుమారుడు

అ) శిశుపాలుడు ఆ) ధృష్టద్యుమ్నుడు ఇ) భీముడు

39) మైత్రీబలుని రాజ్యము వైభవమునందు పోల్చదగిన నగరము పేరు

అ) కాంచి ఆ) అవంతి ఇ) అమరావతి

40) హరిణ కిశోరమనగా

అ) సింహపు పిల్ల ఆ) పులి పిల్ల ఇ) జింక పిల్ల.

41) ఏకశిలా రథము గల స్థానము

అ) అమరావతి ఆ) హంపీ ఇ) లేపాక్షి

42) సాత్వతి కృష్ణునికి

అ) మేనత్త ఆ) మేనకోడలు ఇ) పెద్దక్క

43) తోటలోని పూవులన్నీ పోట్లాడుకొనినప్పుడు ఏర్పడు పరిస్థితి

అ) నాట్యరంగం ఆ) కళారంగం ఇ) యుద్ధరంగం

44) వెన్నెముకను దానము చేసిన మహర్షి

అ) ధౌమ్యుడు ఆ) దధీచి ఇ) దుర్వాసుడు

45) పార్వతి చెలికత్తెల పేర్లు

అ) అజయ విజయలు ఆ) జయ విజయలు ఇ) జయ అజయలు

46) ప్రబంధ పరమేశ్వరుడని బిరుదుగల కవి

అ) నన్నయ ఆ) తిక్కన

47) పాఱువారు అనగా

అ) శూద్రులు ఆ) బ్రాహ్మణులు ఇ) వైశ్యులు

48) చెదలంటని వస్తువు

అ) చెట్టు ఆ) నిప్పు ఇ) కాగితము

X. లోపించిన పద్యపాదములను పూరింపుము : $2 \times 2 = 4$

49) పుట్టిన ప్రతివాఁడెట్లో

..................................................................

గిట్టిన ; నట్టి మనుష్యుని

..................................................................

50) తాన లవణాబ్ధి యనినను

..................................................................

థోనిధి యనినను సకలా

..................................................................